పుష్ప బాణ విలాసము

Slno 753

శ్రీగోపాలకృష్ణపరబ్రహ్మణేనమః.

రసికజన మనోరంజకంబగు

పుష్పబాణవిలాసంబను.

నీగ్రంథంబు

ఉభయభాషాభూషణుండును సకల సుకవి

నికరవిధేయుండునగు,

బిరుదరాజ శేషాద్రిరాజుచే రచింపఁబడి

యందుకుసరియైన మూలంబునందలి శ్లోకముల

తోడను నవతారికతోడను

సరసాగ్రేసరులగు

రాజాశ్రీవెలుగోటి, ముద్దుకృష్ణ యాచేంద్రబహాద

ర్వారి యనుజ్ఞవలన

వెంకటగిరిలో

శ్రీకాశీవిశ్వనాథ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

౧౮౯౩-వ సం॥ డిసంబరు నెల.

శ్రీ.

తే. గీ॥ శ్రీలవెలుగొందురాజగోపాలకృష్ణ ।
భూమివిభునకుఁబ్రీతిగాఁబుష్పబాణ ।
విలసనంబును దెనుఁగింపఁగడఁగినాఁడ ।
రసికసుకవీంద్రులకుఁజిత్తరంజకముగ ॥

శ్రీ

శ్రీహయగ్రీవాయనమః

పుష్పబాణవిలాసము.

శ్లో॥ కుశలహాటకచేలతటిద్ద్యుతిః । ప్రమదదాయిగళస్వ
రగర్జితః । రుచిరనంద కుమారకవారిదః । కిరతుమయ్యతు
లంతుకృపారసం.

శ్లో॥ శ్రీమద్గోపవధూస్స్వయంగ్రహపరిష్వంగేషుతుంగస్తన
వ్యామర్దాద్గళితేపిచందనరజస్యంగేనహార్దసౌరభం।
కశ్చిజ్జాగరజాతరాగనయనద్వంద్వఃప్రభాతశ్రియం
బిభ్రత్కామపివేణునాదరసికో జారాగ్రణీఃపాతువః॥

ఉ॥ లీలనుగోపికల్గవుఁగిలింపఁ దదుచ్చకుచాళితాఁకుబిం।
కాలనలందినట్టిసిరిగంధముజాలినసౌరభాంగుఁడై । క్రాలుచు

జాగరారుణిమకన్గవమీఁబ్రభాతసద్రుచిం । దాలిచి వేణునాద
కలనం దగుజారుఁడు మిమ్ముఁబ్రోచుతన్.

అ॥ కృతికర్త యీగ్రంథాదియందుఁ గావ్యలక్షణాను
సారంబుగ శ్రీకృష్ణదేవరూపమంగళాకారవస్తునిర్దేశమును నా
శీఃప్రయోగంబునుఁ గావించె. (౧)

శ్లో॥ భువనవిదితమాసీద్యచ్చరిత్రంవిచిత్రం
సహాయువతిసహస్రైఃక్రీడతోనందసూనోః ।
తదఖిలమవలంబ్యస్వాదుశృంగారకావ్యం
రచయితుమనసోమేశారదాస్తుప్రసన్నా ॥

ఉ॥ ఎల్లజగంబులంజనుల కెంతయుఁబ్రముగాఁగఁబల్కురా । గొల్లపొలంతులంగలిసి కోరిక నాడినకృష్ణునృత్తిరం । జి ల్లుచునిప్పుడీకృతిరచింపఁగఁబూనిననాకునబ్జభూ । వల్లభ యైన భారతి కృపామతితోఁడఁబ్రసన్నయయ్యెడిన్.

అ॥ ఈకవి తానొర్పంగడంగినకబ్బంబు నిరంతరాయం
బుగఁబరిసమాప్తినొందించుట కుపకరణంబుగసరస్వతీప్రసా
దంబునుఁగోరె. (౨)

శ్లో॥ కాంతేదృష్టిపథంగతేనయనయో రాసీద్వికాసోమహాన్
ప్రాప్తేనిర్జనమాలయంపులకితా జాతాతనుస్సుభ్రువః
వక్షోజగ్రహణోత్సుకేసమభవత్సర్వాంగకంపోదయః
కంఠాలింగనతత్పరేవిగళితా నీవీదృఢాపిస్వయం॥

ఉ॥ కాంతుఁడుగానరాఁబ్రెనువి కాసముగల్గెనుగన్నుదోయికే। కాంతగృహంబుఁజేరఁబుల కల్గనియించెను మేననెల్లఁజ। న్వంతులువట్టఁగాఁదలఁచి నన్వడఁకబ్బెను గౌఁగిలింపనా। వంతదలంపనీవిదృఢమయ్యుఁ దనంతనెజారెనారికిన్.

అ॥ ఇందు నాయికా నాయకులు పరస్పర యోగంబునకుఁ జిరకాలంబు మోహంబుచేబరితపించుచు నొకానొకసమయంబున నిరువురకు నేకాంతస్థలంబుదటస్థించిన దర్శనసామీప్యస్పర్శనోద్యోగాదులచేఁ గలిగిన వారిచేష్టలు వర్ణింపఁబడియె. (3)

శ్లో॥ మాందూరాదరవిందసుందరదర స్మేరాననాసంప్రతి
ద్రాగుత్తుంగఘనస్తనాంగణగళచ్చారూత్తరీయాంచలా।

ప్రత్యాసన్నజనప్రతారణపరా పాణిం ప్రసార్యాంతికే
నేత్రాంతస్యచిరం కురంగనయనా సాకూతమాలోకతే ॥

ఉ॥ అంగనకప్పులన్నిలిచి యాస్యమునం జెఱునవ్వుగ్రాలను। తుంగకుచద్వయంబుపయి దువ్వలువించుక జారుచుండఁగాఁ। జెంగిటివారివంచనముఁ జేయుచుఁగంటికడక గరంబుఁజే। రంగదియించి నన్ను సుచిరమ్ముగఁ జూచెడిఁ గోర్కి-రాజిలక.

అ॥ ఇందొక ప్రౌఢయగు పరకీయ దానికిఁగల ప్రేమనంగచేష్టితములచేఁ దనకుఁదెలిపి వరులుకోల్పనని నాయకుండనుఁగుజెలికానికిఁజెప్పినరీతి వర్ణింపంబడియె. (౪)

శ్లో॥ నీరంధ్రమేతదవలోకయమాధవీనాం
మధ్యే నికుంజసదనం చ్యుతపుష్పకీర్ణం।
కుర్యుర్యదీహ మణితాని విలాసవత్యో
బోద్ధుం నశక్యమబలే నినదైః పికానాం ॥

ఉ॥ చేలరొచూడుబండిగురు విండలకుంజము నందుఁబుష్పను। లాలిలమనోహరంబగు మరాజిలునీ విజనస్థలంబునం।

బోలఁగఁగామినుల్లసిత ముద్రచియింప నెఱుంగ నెవ్వరుం ।
జాలరు గండుకోయిలలుసారెకునూరక కూయుచుండుటన్.

అ॥ ఇందొక యారామ సంకేతంబునఁ బుష్పాపచయ
వ్యాజంబున మెలంగు నాయికకు క్రీడించుటకనుకూలంబగు మ
రుగుచోటునగపఱచుచు తామచ్చట స్మరతంత్రంబులొనర్చుట
యొరు లెఱుంగుదురోయని దానిమనఁబుననుండు శంక దొ
లంగింప నాయకుం బాడిన విధంబభివర్ణితంబయ్యె. (౫)

శ్లో॥ దష్టంబింబధియాధరాగ్రమరుణం పర్యాకులో ధావనా
ద్ధమ్మిల్లస్తిలకం శ్రమాంబుగళితం ఛిన్నాతనుఃకంటకైః।
ఆఃకర్ణజ్వరకారికంకణఝణత్కారం కరాధూన్వతీ
కింభ్రామ్యస్యటవీశుకాయకుసుమాన్యేషాననాన్దాగ్రహీత్॥

చ॥ కెరలెడుబింబ మంచుగొఱికెఁ జిగిమోవిని గొప్ప
వీడెబ । ల్పరుగునబొట్టుచెమ్మటఁగలంగుచుజారెను మేనుముం
డ్లచేఁ । బరియలువాసెనోసిచెవి ద్రయ్యఁగగాజులు మ్రోఁగఁజి
ల్కకై । తిరిగెదవేల పుష్పవితతిన్గ్రహియించెన నాండయీా
వసిన్.

అ॥ ఇందొక నాయిక చెలికత్తెలతోఁ బుష్పములు గోయుటకై యుపవనంబుసొచ్చి మంచిపూదీవెలుపరికించు నపదేశంబున చెలిమిచేడియలమొఱంగి దూతికతోడ నొక జారనాయక సంకేతంబుఁజేరియందాతనితోడ రతిసమ్మర్దనసుఖంబులనుభవించుతఱినచ్చటచ్చటపూవులుండుతావులరయుచు క్రమక్రమంబుగ నటకుంజేరిన దాని యాఁడుబిడ్డంగాంచి సంకేతంబున రతిసుఖవర్తినియగు నాయిక కాడుబిడ్డరాక యెఱుకపడుటకును తదనంతరసమయంబున నాయిక మేనఁదోఁచుజారపురుషరచిత దంతనఖక్షతాదులగు చిన్నెలు వనంబున గ్రుమ్మరుటవలనఁ గలిగినవని యాయాఁడుబిడ్డకు దోఁచుటకునుసమయోచితంబుగగావలిదూతికపలికిన తెఱంగునుగవివర్ణించె()

శ్లో॥ బిభ్రాణాకరపల్లవేనకబరీమేకేనపర్యాకులా

మన్యేనస్తనమండలేనిదధతీస్రస్తందుకులాంచలం।

ఏషాచందనలేశలాంఛితతనుస్తాంబూలరక్తాధరా

నిర్యాతిప్రియమందిరాద్రతిపతేస్సామ్రాజ్యలక్ష్మీరివ ॥

చ॥ చెదరినకేశపాశమొక చేతభరింపుచునొక్కచేతనా।

నదవులజారుపయ్యెద స్తనంబులఁజేర్చుచువీటికారుణం । బొద
వినమోవితోఁజిటిలి యూడెడిగంధవుపూతమేనితో। నిదెయొ
కబోటిమారువిజయేందిరనాఁబ్రియునిల్లువెల్వడెౕ.

అ॥ ఇందొక నాయిక తన నాయకునితో రేయంతయుఁ దనివిదీర మదనతంత్రంబులసుఖించి యుషఃకాలంబున విటు నింటనుండి వెలువడిరాఁగా దానింజూచి తదంగంబులఁదోఁచు రతాంత లక్షణంబులను చేష్టలను గొనియాడుచు నొక జారపురుషుఁడు మఱియొక జారునితోనుడివినవడు వృగ్గడింపంబడియె. (౭)

శ్లో॥ కాంతోయాస్యతిదూరదేశమితిమేచింతాపరంజాయతే
లోకానందకరోహిచంద్రవదనేనైరాయతేచంద్రమాః।
కించాయంవితనోతికోకిలకలాలాపోవిలాపోదయం
ప్రాణానేవహరంతిహంతనితరామారామమందానిలాః॥

చ॥ పతిపరదేశమేగునని వంతజనించెడునిప్పుడాజగ । ద్ధితుఁడగుచందరుండుకడు ద్వేషముఁబూనెడుఁ గోకిలధ్వను ।

ల్చుటురతఁబాపినాకతివి లాపమొనర్చెదు నిష్కుటానిల । ప్ర
తతులె సౌమ్యతన్విడిచిప్రాణముల న్హరియించెదుంజెలీ.

అ॥ ఇందొక నాయిక తనప్రియుం డొకయక్కఱతో పరదేశయాత్ర సేయ సమకట్టుటెఱింగి మనంబునందు మిగులఁ జింతించి తనచెలికత్తియతో నాయకుఁ డెడమైనచో భవిష్యత్కాలంబునఁ దనకుం గలుగఁబోవు దురవస్థలం గూర్చి ముందర వచించిన చందంబునుడువంబడియె. (౮)

శ్లో॥ నవకిసలయతల్పంకల్పితం తాపశాంత్యై
కరసరసిజసంగాత్కేవలం మ్లాపయంత్యాః ।
కుసుమశరకృశానుప్రాపితాంగారతాయా
శ్శివశివపరితాపంకోపదేక్ష్యామలాంగ్యాః ॥

చ॥ నవముగఁదాపశాంతికినొనర్చినపల్లవశయ్యమీఁదఁగే ।
ల్లువఁగదియించిదానినతి గాఢముగాఁగమలించుచున్ననో । భ
వశిఖిఁగ్రాఁగినిప్పయిన భామినిభూరిశరీరతాపమున్ । శివశివ
యెవ్వఁడిప్రియని చెప్పఁగనేర్చునుముజ్జగంబునన్.

అ॥ ఇట్లు మనోహరుండగు నాయకుఁడు తడవుగఁ దన్నుఁ జేరరాకుండుటచేఁ బలువలకాఁకలం గలంగుచుండు నాయిక యవస్థనుఁగూర్చి దాని బోటికత్తియ యొక్కతె మఱియొక్కతుకతో వక్కాణించినవిధంబు నిగదితంబయ్యె. (౯)

శ్లో॥ శ్వేతే శ్వేతకరోంబుజేకువలయస్త్వం ద్వాద్విని గచ్ఛతి
స్వచ్ఛాముక్తికసంహతిర్ఘనవళిమాహైమీంలతాముంచతి
స్వర్నాత్పంకజకోశయోరభినవాయాంతిప్రజఃక్లాంతతా
మేషోత్పాతపరంపరామమసఖేయాత్రాన్సహాంక్షంతతి॥

ఉ॥ తమ్మిఁబుసుంపెఁ జందురుఁడు తారసమూహము వ్రేటిఁ
గల్వలం। దిమ్మగు హేమవల్లిఁ జెలువెల్లెడ మించెనుబంకజాత
కో। శమ్ములఁ దాఁకిపాల్యములు స్రగ్గెనుపల్లవ పత్త్రియిట్టి
దో। కుమ్మడి నాప్రయాణమున కోర్వక విఘ్నముఁ జేసె
నెచ్చెలీ.

అ॥ ఇంతఁ దొలుత ప్రయాణనిశ్చయంబుఁ గావించి తనచెలికానికిం జెప్పియుండి తత్కాలంబు కడచినవెనుక మగుడంగనుపడ్డ నాసంగడికాఁడు ప్రయాణంబేల విరమించితని

యడుగ మన్నాయికాసందర్శనకాలంబునఁ దానికిట్టిదుర్దశో లుకలుగుటవలననే వెలువడనైతినని నాయకుఁడు జెప్పె.(౧౦)

శ్లో॥ దూతీదంనయనోత్పలద్వయమహో తాంతంనితాంతంతవ
స్వేదాంభఃకణికాలలాటఫలకేముక్తాశ్రియంబిభ్రతి।
నిశ్వాసాః ప్రచురీభవంతినితరాం హాహంతచంద్రాతపే
యాతాయాతావశాద్వృథామమకృతే శ్రాన్తాసికాన్తాకృతే॥

చ॥ ఉరువుగ వాడెనీదునయ నోత్పలయుగ్మము ఫాలవీధి
కం। బొరసినశ్వేదబిందువది ముత్తెపుకాంతినిఁ బూనెనూరు
పు। ల్పరఁగెదుమిక్కుటంబుగను బాయకవెన్నెలలోన సా
రెసుం। దరినెఱమూతి నాకయివ్వ ధాశ్రమమందితె రాకపో
కలన్.

అ॥ ఇందొక నాయికపంపఁగా నాయకుని వెంటఁబెట్టుకొని రానరిగి యతనితో సురత తంత్రంబుల సుఖించి వచ్చి యతని యనాగమన హేతువును గపటంబుగ నెఱుకపఱచిన దూతింబరికించి దానియంగంబునందలి రతిశ్రమవలని గురుతులుగనుంగొని యీతాపికత్తియ పోయిన కార్యఫలంబును.

తానే యనుభవించివచ్చినదని నాయికమనంబునకుఁ దోఁపఁ గా నదియగ్గలంబగు నేవజనించియు దానిని బయలుపఱచకుం డ గుప్తగోపయయి యొకుంటెనకత్తియతో హితోపలాల నావాక్యంబులు పలికినవిధంబున తాఁకనాడుట యుగ్గడింపఁ బడియె. (౧౧)

శ్లో॥ అధివసతివసంతేమర్తు కామాదురంతే
నవకిసలయతల్పంపుంజితాంగారకల్పం।
విరహమసహమానాచక్రవాకీసమానా
చకితవనకురంగీలోచనాకోమలాంగీ॥

చ॥ సరగవియోగమోరువక జక్కవముద్దియ కుద్దియైవ నో। ర్వరబెగడొందియున్నమృగి భంగినిజూచెడి కోమలాం గితాఁ। బరఁగువసంతకాలమునఁబ్రాణములన్విడనిప్పప్రోవు తో। సరియగుచున్న క్రొన్ననల శయ్యపయి న్వసియించె నెచ్చెలీ.

అ॥ ఇందొకనాయిక విరహిజనమానస మదనమాయా సంతమసంబగు వసంతసమయంబున నాపరాని విరహతాపం

బునోరుపంజాలక పరితపించుచు మునుపటి విభ్రమావస్థలం జెఱి ది పదియవయవస్థ బ్రాపింపం గమకించుచున్నం జూచి దాని చెలికత్తియ మఱియొక సకియతో శోకావేశంబునం బలుకు విధంబు చెప్పంబడియె. (౧౨)

శ్లో॥ నైష్ఠుర్యం కలకంఠకోమలగిరాం పూర్ణేన్దుశైత్యద్యుతే
స్నిగ్ధత్వం బత దక్షిణస్య మరుతో దాక్షిణ్యహానిశ్చ తాం ।
స్మర్తుం వ్యాకృతిమేవ కర్తుమబలాం సన్నాహమాతన్వతే
తద్విఘ్నక్రియయేతి తృణాదిచలనోద్యోతైస్స్వదాస్తిభ్రమైః॥

ఉ॥ నైకరవంబు నిష్ఠురత పార్వణచంద్రుని తీక్ష్ణభావ
ముం । బ్రాకటదక్షిణానిలు కృపారహితత్వము దాని బ్రాణ
ము । లోఁగడఁ బెట్టసన్నహనముం బచరించుఁ దృణాదికంపము।
ల్చేకుర నీవు వత్తువని చేడియ జీవముఁ దాల్చు నీయెడన్.

అ॥ ఇందు నాయకాగమన కాలయాపనమును సైపలే ని నాయికవలన నియమింపఁబడిన దూతిక నాయకుని చెంత కుం జని యతనితోఁ బ్రియయొక్క తాత్కాలికావస్థనుఁ గూ ర్చి చెప్పినవిధంబు పలుకంబడియె. (౧౩)

శ్లో॥ సాప్రేమాకురలోచనే విగళతి న్యస్తం శిలాకాంజనం
తీవ్రంనిశ్వసితంనివర్తయసవాస్తాన్యంతికేంతే స్రజః ।
తల్పేమాలుఠకోమలాంగితనుతాంపాంథాంగనాగోష్ఠితే
నాతీతోదయితోపయానసమయోమాస్త్యన్యథామన్యథాః ॥

ఉ॥ కన్నుల నీరునించకుము కాటుక జారును పేఁడియూర్పులం । బన్నకునిల్పు మీకుసుమ మాల్యము లెల్లను వాడిపోవునీ । వెన్నఁగ శయ్యపైఁ బొరలెదేటికి గంధపుపూఁతరాలునీ । వన్నెమగండు రాఁగలఁడు పైఁడలి వేఁలుగ నెంచఁబోకుమీ.

అ॥ ఇందొక నాయిక తననాయకునకు మిగుల నుల్లాసంబుఁగల్పించుటకుఁ జక్కఁగ నలంకరించుకొని శయ్యామందిరంబుఁ జేరి నాయకుని రాక కెదురుచూచుచుండఁగా నాతని యాగమనంబునకుఁ గాలవిలంబమగుచో నిఁక రాఁడనినిశ్చయించి వగలఁబొగులుచున్న నాయికను జెలికత్తియ యూఱడించి పలుకువిధంబు నుడువంబడియె. (౧౮)

శ్లో॥ కాచిత్సర్వజనీనవిభ్రమపరామధ్యేసభామండలం
లోలాక్షీభ్రూవసంజ్ఞయావిసథతీమాత్యాసహాభాషణం ।

అఙ్క్షోరుంజనమంజసా శశిముఖి విన్యస్య నఖ్యో జయో
స్థ్సాలంభావుక యోష్ఠితంమణిసరంచేలాంచలేనప్యధాత్ ॥

చ॥ చెలియల మ్రూకమధ్యమునఁ జేరినచేడియ నేర్పుమీ
ఱఁజం ! చలముగుకంటిసన్నబొమ సన్నలదూతికఁ బల్కరిం
చుచుఁ । గలయఁగఁ గన్నుదోయివడిఁ గాటుకనించి కుచద్వ
యంబుపై । వెలిగెడురత్నహారమును వేగమె కప్పఁబయంట
కొంగునన్.

అ॥ ఇందొకప్రౌఢయగు జారినాయిక చెలికత్తియల న
డుమనుండు సమయంబున తనసమాగమంబున కనువగు సమ
యంబరసిరమ్మని విటనాయకుండంపిన దూతిక రాఁగాఁ దోఁడి
చేడియలకెఱుకపడకుండ దానితో నాతని రాక కుచితంబగు
వేళను గనుసన్నలచేతను చేష్టల చేతను దెలుపుచు జరపు
ప్రసంగచాతుర్యంబు నిగదితంబయ్యె. (౧౫)

శ్లో॥ జాను త్వాననమిందుకాంతిరధరంబింబప్రభాచుంబతి
స్ప్రష్టుం వాంఛతిచారుపద్మముకుళచ్ఛాయా విశేషస్తనౌ
ఇత్థం కోకనదస్య ఖేలటీకరావాలంబ్యకించాదరా
దేతస్యాస్సదృశః కరోతిపదయోస్సేవాం ప్రవాళవ్యతిః ॥

చ॥ వదనముమూర్కొనున్విధునివన్నియబింబముడాలుము
ద్దిడు। న్స్వేదవీఁజనుల్స్పృశించునళినీముకుళోజ్జ్వలభావిశేషముల్ ।
గుదురుగఁగేలుపట్టికొని కోకనదప్రభయాడుచుండునీ । సుదతి
కిఁబాదసేవనము సొంపుగఁజేయుఁబ్రవాళకాంతియుల్ ॥

అ॥ ఇందొక యెలజవ్వనియగు కామిని మేనిచక్కఁదనంబునుఁగని దానిపై మెండగు వలపు సందడింపఁగాఁ దన మోహంబును మనంబుననిలుపఁజాలక యొకసరసుఁడు నిజసఖునితో చమత్కారంబుగఁ దానిసొబగును వర్ణించిచెప్పిన విధంబు పలుకఁబడియె. (౧౬)

శ్లో॥ దూతిత్వయాకృతమహోనిఖిలంమదుక్తం
నత్వాదృశీపరహితప్రవణాస్తిలోకే ।
శ్రాంతాసిహంతమృదులాంగిగతామదర్థం
సిధ్యంతికుత్రసుకృతానివినాశ్రమేణ ॥

ఉ॥ చెప్పినకార్యమంతయును జేసితిదూతిరొలేదు ధాత్రిలో । మెప్పుగలాతివారలకు మేలొనరింపఁగనీసమానవీ । వి

ష్పాదుమన్నిమిత్తముగ నేగికడున్వెతలందితమ్మయో! యొప్పా
ౘకుప్పకష్టముల కోరువకుండినఁబుణ్యమబ్బునే.

అ॥ ఇందొక నాయిక తననాయకుండు పొలయల్కచే మనంబునఁగోపించి తనకడకురాకున్న నాతనినూఱడించిరమ్మని దూతికఁ బంచిన నది పోయి తన చక్కఁదనంబుచేతను నేర్పుచేతను నాయకునిఁగైవసంబుచేసికొని తనివిదీర మఱుకేళిఁగూడివచ్చి నీసందేశంబు నెఱవేర్చివచ్చితినని బొంకి పలుకఁగా దాని యప్పటియునికింగాంచి దాని యొక్క స్వప్రయోజన నిర్వాహకత్వంబునెఱింగి మనంబున నంకురించు రోషంబునుఁగప్పికొని దూతింగొనియాడువిధంబున గర్హించు నాయిక వాక్యమత్కారంబు వర్ణితంబయ్యె. (౧౭)

శ్లో॥నబరీభరీతికబరీభరేస్రజో నచరీకరీతిమృగనాభిచిత్రకం।
విజరీహరీతినపురేవమత్పృగోవివరీవరీతినచవిప్రియంప్రియా॥

ఉ॥ క్రొమ్ముడియందుఁబూసరులు గూరుపదీప్రియ నేఁడి దేమితా। నెమ్మొగ మందుఁగస్తురిని నీటుగ బొట్టిడదేమివే

ఙ్కుఁబూ । ర్ణమ్మునుబోలెనాయెదుటరాగిలియాడదిదేమినా
డుపై । నిమ్మహిమంతువున్న వచియింపదదేమిమదేభగామినీ.

అ ॥ ఇందొకనాయిక తనకడకునాయకుండురాఁగాఁ జెలికత్తియలాతనిపై నేరములు వెట్టియుండుటచేఁ గోపోద్దీపనంబు మనంబునఁబెనఁగొనఁగా నలంకార వివర్జితయై యాదరింపమిఁగని చింతాకులుండై దానితోడి చేడియలయం దొక్కతుకతోనానాయకుండువలికినవిధంబువర్ణింపంబడియె ()

శ్లో॥ గూఢాలింగనగండచుంబనకుచస్పర్శాదిలీలాయితం
సర్వంవిస్మృతమేవవిస్మృతవతో బాలేఖలేభ్యోభయాత్ ।
సల్లాపోస్త్వధునాసుదుర్ఘటతమస్తత్రాపినాతివ్యథా
యత్త్వద్దర్శనమప్యభూదసులభం తేనైవదూయేభృశం ॥

చ ॥ ఖలజనభీతిగూఢముగఁ గౌఁగిటఁజేర్చుటగండచుంబనం । బులుఁగుచ మర్దనంబులను పుణ్యము విస్మృతమయ్యె నొండొరుల । బొలుపుగ మాటలాడుటయుఁ బోయెనయైన

ను నేనుచింతిల । న్గలికిరొ నీదుదర్శనమె కామికినేఁ డెదలో •
నగుం దెదర్.

అ॥ ఇందు రూపరేఖావిలాసాదులచేఁ దమిబుట్టించియా
లింగనాదులకు లోఁబరచి కొంతకాలంబు గూఢంబుగ రమి
యింపఁ దాని నెఱింగినఖలురుపలువురాకాంతను నిందింపు
చుండ సంభోగంబుమాని యవలసమయంబబ్బినతఱి మనో
రథసూచకంబులగుచతురభాషణంబులఁదనివినొందుచుండనా
మేలునకుచూపోపక యేవగొనువారివలనిభయంబునసరసస
ల్లాపాదులందృజించి నేత్రానందంబుగ నొండొరుఁ జూచికొ
నుటయుంగూడ మానుకొనియుండఁగాఁ గొంతకాలంబునన
దైవికంబున నొకదివసంబున నొకరహస్యస్థలంబున తటాలు
న నెదురుపడిన జారిణింజూచి జారనాయకుఁడు ఖేదాకులుఁ
డై పలికినవిధంబు వర్ణింపఁబడియె. (౧౯)

శ్లో॥ యాచంద్రస్యకళంకినో జనయతిస్మేరాననేనత్రపాం
వాచామందిరకీరసుందరగిరో యాసర్వదానిందతి।

నిశ్వాసేనతిరస్కరోతికమలా మోదాన్వితాన్యానిలాన్
సాత్రైరేవరహస్త్వయావిరహితా కాంచిద్దశాంనీయతే॥

చ॥ నలుపెదఁదాల్చుజాబిలికి నవ్వుమొగంబున సిగ్గుగొల్పుచున్। బలుకులచేత గేహశుకభాషలమాటికి నీసడించుచున్। జలరుహసారభానిలుని శ్వాసమునం బొరిధిక్కరించునా। నెలఁతకు నీవురామినవె నేఁడొకదుర్దశఁ గూర్చెన్ నీసునన్.

అ॥ ఇందొక నాయిక నాయకుం డెక్కారణంబుననో యొకరేయి తనయింటికిరా మసలిన యంతమాత్రమునకే వియోగసంతాపంబు నోరువంజాలక తనదూతిక నతని పాలికింబంపఁగా నదిపోయిచేరి నాయకునితోఁ బలికిన చందంబు వర్ణింపఁబడియె. (౨౦)

శ్లో॥ తన్వీపాయదిగాయతిశ్రుతికటుర్వీణాధ్వనిర్గాయతే
యద్యావిష్కురుతే స్మితానిమలినై వాలక్ష్యతేచంద్రికా।

ఆస్తేమ్లానమిహోత్పలంనవమపి స్యాచ్చేత్పురోనేత్రయో
స్తస్యాశ్శ్రీరవలోక్యతేయదితటిద్వల్లీవివర్ణైవసా॥

చ॥ వనితయొకింతపాడిన విపంచిరవంబువినంగఠోరమై।
చనునిసుమంత నవ్వనెడఁ జంద్రికయున్మలినంబ నైతగుఙ।
గనుఁగవమ్రోల గ్రొందొగయుఁ గ్లాంతినిజెందిన జాడదోఁ
చుఁద। త్తనురుచిఁజూచుచో మెఱుపు తద్దవివర్ణమయ్యెక
నంబడుఙ.

అ॥ ఇందొకకాముకుం డొకానొక సుందరింజూచి దాని
పై మోహవిభ్రాంతికలవాఁడై దానిరూపవిలాస కళావైశ
ద్యంబులను తనప్రియసఖునితో నుడివిన విధంబు వర్ణింపం
బడియె. (౨౧)

శ్లో॥ సత్యంతద్వ్యదవోచధామమమహాఙ రాగస్త్వదీయా...
త్వంప్రాప్తోసివిభాతఏవసదనంమాంద్రష్టుకామోయతః।
శాగంకించభిభషిఙనాథహృదయేకాశ్మీరపత్రోదితం

నేత్రేజాగరజంలలాటఫలకేలాక్షారసాపాదితం॥

చ॥ రమణనిజంబునీకుఁగల రాగముకంటెను నాదురాగ
మే। సమధికమన్న దీవిపుడు సస్సమయంబున నిందురాగఁగ
గుం। కుమరసరాగమీయెడనుగుంభితజాగరరాగముద్రలన్।
క్రమముననీయలక్తకకృత రాగముఫాలమునందుఁ దాల్చెదా.

అ॥ రేయంతయు పరతరుణితోడంగూడి మదన తంత్రంబుల ననుభవించి రేఁపకడ వచ్చిన మనోహరుంగని తదీయసంగమలక్షణంబులు తననెమ్మనమ్ముననమ్మలికంబుఁగూర్ప కోపగోపనంబుఁగావించి తనపైఁ బతికింగల మక్కువ తెల్లంబగునట్లు నెపమిడి మత్తోద్ఘాటనంబుఁగావించు నాయికావచన చమత్కృతి యిందుఁబొందుపఱచియున్నది. (౨౨)

శ్లో॥ ఏతస్మిన్ సహసావసంతసమయేప్రాణేశదేశాంతరం
గంతుంత్వంయదిచేతథాపినభయం తాపాత్ప్రపద్యేధునా।
యస్మాత్కైరవసాగసౌరభముషాసాకంసరోవాయునా
చాన్ద్రీదిక్షువిజృమ్భతేరజనిషుస్వచ్ఛామయూఖచ్ఛటా॥

ఉ॥ ఆమని వేళ నెంతయు రయంబున దూరపుయాత్ర సేయఁ
గా । నీమది నెంచెదట్లయిన నే వెలివక్క బరితాపవహ్నికిన్ । స్వా
మిని తొంతము న్గుముదసౌరభమై తగు గాలితోడనీ । సోమమ
యూఖములైదసల సాంపుగ రేల్గదు పెంపుఁ జెందెడిన్.

అ॥ ఇందు నాయకుండు వసంత సమయంబునఁ బరదేశ యాత్రా గమనోన్ముఖుఁడు కాఁగాఁ గాంచి తద్వియోగంబు నైరింపంజాలని నారీమణి తత్ప్రియాణంబునంగీకరింపకయు నంగీకరించినచందంబునః బలికినదిక వివర్ణించె. (౨౩)

శ్లో॥ చక్షుర్జాడ్యమ్మైతుమానినిముఖం సన్దర్శయశ్రోత్రయోః
పీయూషస్రుతిసౌఖ్యమస్తుమధురాంవాచంప్రియే వ్యాహర।
తాపశ్శామ్యతుమేప్రసాదశిశిరాంద్రుష్టింశనైః పాతయ
త్యక్త్వాదీర్ఘమభూతపూర్వమచిరాద్రోషంసఖేదోషజం॥

ఉ॥ కన్నులజాడ్యమేగును మొగంబిటుచూపుము [illegible]త్ర
ములుసుధా । త్యున్నతసౌఖ్యమందునిపుడు గ్గలితీయనిమాట
లాడుమీ । పన్నుగబోంట్లబోధనలఁ బాటిలు రోసము నుజ్జ.

ళించివే। మిన్నకనాడు తాపము శమింపఁగ శీతలదృష్టిఁజూడుమీ.

అ॥ చెలిమిపాలంతులు దనపై నేరము లపారంబుగనారోపించి చెప్పటంజేసి మొగమెత్తిచూపక యించుకచూపియుం బలుకక పలికియు సౌమ్యంబులాడక నాడియు చుఱుకుచూపులఁబఱపు గరితంగని యెమ్మెకాఁడు వినయమ్మున ననునయించుతెఱం గిందుపన్యస్తమయ్యె. (౨౮)

శ్లో॥ మానమ్లానమనామనాగపినతం నాలోకతే వల్లభం
నిర్యాతేదయితే నిరంతరమియం బాలాపరంతప్యతే।
ఆనీతేరమణే బలాత్పరిజనైర్ధ్యానం సమాలంబతే
ధత్తే కంఠగతాన సూన్ప్రియతమే నిర్గంతుకామే పునః॥

[illegible]॥ మానినితీవ్రరోషగరి మన్వినతుం బతిఁజూడ కుండునా। ప్రాణవిభుండు పోయిన నిరంతర తాపము నొందునెచ్చెలు। ల్పాపతిని దెచ్చి నన్బలిమి వారక మానముఁ బూనుఁగ్రమ్మ

౨౦ ! పోనతఁ డుష్యమింపనెత బొంది గళంబునఁ దాల్చెఁ బ్రాణముల్.

అ॥ పొలయలుక చేతం గలిగిన సంతాపంబు ప్రబలుతరిఁ బ్రియుండు పెక్కుభంగుల వేడిన నాదరింపక యతండు వెడలినంతనె మిగుల వగలం బొగులు మగువ తెఱంగు దాని చెలి యోర్తు మఱియొక్కతెకుఁ బలికిన విధంబభివర్ణితంబయ్యె. ()

శ్లో॥ కణ్ణారురంతు న మేచకోకిలరుతం తస్యాశ్శ్రుతే భాషితే
చంద్రేలోకరుచిస్తదాననరుచేః ప్రాగేవ సందర్శనాత్ ।
చక్షుశ్శీలనమేవ తన్నయనయోః క్రోన్మృగీణాంవరం
హైమీవల్ల్యపితావదేవలలితాయావన్న సాలక్ష్యతే॥

చ॥ సతివలుకంగఁ గర్ణపరుషంబగుఁ బైకని నాదమీప్రజా।
ప్రతతికిఁ జంద్రునందురుచి భామమొగంబును జూచునం[illegible]కే।
వితతమృగాంగనల్వెలఁది వీక్షణసన్నిధిఁ గన్నుమూయుబో।
యతులితహేమవల్లియుఁ దదంగముఁ జూడనసుందరంబగుఁన్,

అ॥ సాటిలేని రూపరేఖావిలాసంబుల సరసులమరుబా
రింద్రోయు నొకతోయజాక్షింజూచి తమకంబుమితిమీరుచుం
డ నొకవిటుండు దాని సోయగంబు మొదలుగాఁగల గుణం
బులఁజెలికానికిం బలుకుచెలువు నిందువర్ణించినాఁడు. (౨౬)

క॥ శ్రీముద్దులక్ష్మణధరి। శ్రీమఘవుసివందిభారతీశేషకవి।
గ్రామణిశిష్యుండసదృశ। శేముషిశేషాద్రికవిరచించెఁ దీనిన్॥

పుష్పబాణవిలాసము
సంపూర్ణము.

శ్రీ.

ఈకవీంద్రుఁడు రచియించిన చంపువిరాటపర్వముపై నిత రులయభిప్రాయంబులు.

(*)శ్రీయాంధ్రభాషాసంజీవని.(*)

ఆంధ్ర చంపువిరాటపర్వము.—ఈపొత్తము కడుఁజిన్నదై నను బూనిపరికింప, సాధుపద వాక్యములచేతను సాధారణ పద్యములచేతను, నర్థసౌలభ్యముచేతను, యథోచిత రసాలంకారాదిగుణములచేతను, జాలఁ గ్రాలుచున్నది. ఈ పొత్తము, రాజా శ్రీ, ముద్దుకృష్ణయాచేంద్రబహద్దర్వారియాజ్ఞవలన వేంకటగిరిలో నుండెడు, మ॥ రా॥ రా॥ బిరుదరాజ. శేషాద్రిరాజ కవిగారు రచియించిరి. వీరు రాజ కవిగారుగానే నెగడవలెనని కోరుచున్నారము. తండ్రిగారు రామాయణమును రచింపించిరి. కుమారులు భారతమును రచియింపించిరి. ఇది సముచితము కదా!

పచ్చయప్పకాలేజి తెనుఁగుపండితులగు,
కొం. సుబ్రహ్మణ్యశాస్త్రిలవారు.

సీ॥ శ్రీరస్తు; సర్వధాత్రీమండలంబునఁ బ్రథితమైనయనంత

భట్టరచిత। చంపుభారతమను సంస్కృతకావ్యరత్నమునం
దుషష్ఠసప్తమములౌచు। భాసిల్లురెండు స్తబకములఁ "జంపు
విరాటపర్వమ్ము" నాఁ బ్రథ వెలుంగ। శ్లోకగద్యముల నేకరీతిని
బద్య వచనమ్ములుగఁ గూర్చి ప్రాజ్ఞపితతి। మేలుమేలనఁగఁడు
మృదుశైలితోడ। భావరసములననుకూలపఱచిబిరుద। రా
జశేషాద్రి రాజువార్పంపినచిన। కోశమెంతయు నలరించెఁ,
గొం. సు. శాస్త్రి॥

() వావిలికొలను సుబ్బరాయకవిగారు. ()

సీ॥ శ్రీమహీంద్రుఁడు ముద్దుకృష్ణయాచేంద్ర బహుకృ
తులితకళాభిమాన। గుణముమూర్తీభవింపనొనఁగఁ దత్సూరి
గ్రాదికంబునను శేషాద్రిరాజు। నిజకవితాభ్యాసనిపుణతవెల
యంగ రచియించెఁ జంపువిరాటపర్వ। మౌళిఁ దెనుంగునన్ నో
ప్పసలక్షణంబై వెలుంగంగ నిరాంతసూరిఁ। బండితావళికిఁ గ
ర్ణపర్వముగను। వరపురోభాగులకు భీష్మపర్వముగను। బా
లకవికను శాసన పర్వముగను। బామరులకును సౌప్తిక పర్వ
ముగను॥

దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు తనకుగ్రంథముపంపిన ఆర్. వెంకటసుబ్బయ్యగారిపేర వ్రాసినది.

ఉ॥ చంపువిరాటపర్వమురసజ్ఞులుమీరనుకంపఁబంపరా।
ణింపురహింపఁజూచితిగణింపఁదగున్ రసపుష్టిదానన। గ్గింపఁ
బనేమిలాఁత్రిపఠికింపఁగరత్నముఖుల్ నుతింపనా। సొంపులు
రాజుకేతగుట సూక్తిసుధారసధారచాటెడిన్॥

ఉ॥ ఐననభిజ్ఞులీరడుగ నారసియుత్తరమీక యుంట యె।
గ్గానటుగానఁబద్దమునొకండిదెయర్పణసేసినాఁడనా। పైనెన
రుంచితక్కవికిఁ బంపుఁడుదీని విశేషమేల? వి। ద్యానిధులెల్ల
రాజుకవితంగన సంతసమందకుందురే॥

శా॥ కంటింజంపువిరాటపర్వముగుణాఖర్వంబుఖర్వం
బువే। గంటింముద్రతితిక్కవిత్వమహిమం గన్గొంటివేడ్కొం
టిము। కంటింబల్కరుఁదక్కవీశ్వరునకుం గల్యాణముల్ రా
చవేఁ। గంటింబోలఁగవైభవంబులు నొసంగన్ నిత్యహర్షం
బునన్॥

(*) జ్ఞానోదయము. (*)

చంపువిరాటపర్వము ఆంధ్రము.— ఈ గ్రంథము వెంకటగిరిసంస్థానాస్థానకవీంద్రులగు బిరుదరాజ శేషాద్రిరాజుగారిచే, శ్రీవెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్రులవారి ప్రేరణంబున రచింపఁబడెను. ఇయ్యది సంస్కృత చంపుభారతంబునుండి యథాశ్లోకంబుగ నాంధ్రీకరింపఁబడినది. ఈగ్రంథశైలిమిగులరమ్యమైనది. మాకు తెలిసినవరకు నిట్లు గవిత్వము చెప్పువారు లెక్కకు మిక్కిలితక్కువగనున్నారు.

(*) దేశోపకారి. (*)

శ్రీమద్దిగంతరలసత్కీర్తి విస్ఫూర్తి విభాసురానంత భట్టకృత సంస్కృత చంపుభారతాంతర్గత షష్ఠసప్తమ స్తబకద్వయంబు శ్రీమదనంతధైర్యస్థైర్యగాంభీర్య చాతుర్యౌదార్యచర్యులును శ్రీసర్వజ్ఞ కుమారయాచ మహీమండలాఖండల కుమారవర్యులును, జనావనధుర్యులునగు శ్రీముద్దుకృష్ణయాచేంద్రచంద్రులప్రేరణంబునఁ దదాస్థాన కవీంద్రుండును ఉభయభాషాభూషణుండు నగు బిరుదరాజ శేషాద్రిరాజుగారిచే యథాశ్లోకంబుగఁ దెనుగింపఁబడి సకల సుకవికౌతుకదాయం

నై చంపువిరాటపర్వనామంబున విరాజిలు పద్యకావ్య మొ
కటి మా కార్యస్థాన మలంకరించినది.

గ్రంథాదిని గ్రంథకర్తలు పై విధమున వ్రాసిన విన్నపమువల
ననే తద్గ్రంథకర్తలయొక్క దార్ఢ్యము వెల్లడి యగుచున్నయ
ది. అయిన నస్మత్పత్రికాపాఠకులే తత్కవికృతమగు మధుర
శైలినిఁగూర్చి యానందించుటకనువగునటుల తద్గ్రంథములో
ని రెండుపద్యము లీదిగువనుదహరించుచున్నాము.

ఈ క్రింది పద్యము కీచకునితో సైరంధ్రివేషమున నున్న
పాంచాలిచెప్పినది.

చ॥ అనఘుతరావరోధజలజాక్షులఁబొందెదు నీవునన్నునీ। యనువునఁ నీచజాతిమలినాంగిని గోరుటనింద్యమయ్యెనె। మ్మనము చెలంగఁగల్పసుమ మంజరులన్విహరించుబంభరం। బెన యుత్కాన సంగతమ హీరుహవల్లరిగోర్కినించునే॥

ఉ॥ వేలుపుటేఱుఁ దెల్లగను వేఁడివెలుంగు కుమారి నల్లగాఁ। జాలగనా సరస్వతిఁబి రంగరుచిన్ రచియించి కంజజుం। బోలిని గెంపుఛాయసిడి నొక్కటిఁ జేయఁడఁటంచు నర్జునుం। జాలమునం బ్రసృజ్ఞదులనంతములంబఱపెన్నరంబులన్॥

10042